నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 352 | మంగళవారం, 19 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## బండి భగీరథ్ పోక్సో కేసులో కీలక మలుపు.. మరో కఠిన సెక్షన్ జోడింపు

- భగీరథ్‌పై కేసు తీవ్రత మరింత పెరిగింది
- మైనర్ బాలికపై పునరావృత వేధింపుల ఆరోపణలు
- కొత్త సెక్షన్‌తో బెయిల్ అవకాశాలపై చర్చ
- సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు వేగవంతం

**వాస్తవ తెలంగాణ** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మైనర్ బాలికపై వేధింపుల ఆరోపణలతో నమోదైన ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారగా.. దర్యాప్తు ముందుకు సాగుతున్న కొద్దీ మరిన్ని అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రస్తుతం భగీరథ్ చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ కేసులో ఇప్పటికే పలు తీవ్ర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీ సులు.. తాజాగా మరో కఠినమైన సెక్షన్‌ను చేర్చినట్లు సమాచారం. బాధిత మైనర్ బాలికపై భగీరథ్ పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు ప్రాథమిక ఆధారాలు లభించిన నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (bns) సెక్షన్ 64(2))ను కేసులో చేర్చినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఒకే




మైనర్‌పై పునరావృతంగా లైంగిక దాడులకు పాల్పడిన సందర్భాల్లో ఈ సెక్షన్ వర్తిస్తుందని న్యాయ వర్గాలు వివరిస్తున్నాయి. ఇప్పటికే భగీరథ్‌పై పోక్సో చట్టంలోని నిబంధనలతో పాటు uóU'ô 5(L) R/W 6, 74, 75, 11, 12 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. తాజాగా చేర్చిన సెక్షన్‌తో కేసు తీవ్రత మరింత పెరిగినట్లు భావిస్తున్నారు. న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ ఆరోపణలు కోర్టులో రుజువైతే కనీసం 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష లేదా జీవిత ఖైదు విధించే అవకాశం ఉంది. దీంతో భగీరథ్‌కు తక్షణ బెయిల్ లభించడం కష్టసాధ్యమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, కేసు దర్యాప్తును మరింత లోతుగా కొనసాగించేందుకు భగీరథ్ కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని పోలీసులు ఆలోచిస్తున్నట్లు సమా చారం. ఇప్పటికే బాధితురాలి మెడికల్ రిపోర్టులు, మొబైల్ డేటా, చాటింగ్ వివరాలు తదితర సాంకేతిక ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించి కోర్టుకు సమర్పించినట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసులో నమోదైన ఆరోపణలు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉన్నాయని, కోర్టు తుది తీర్పు వెలువడే వరకు నిందితుడిని చట్టపరంగా దోషిగా పరిగణించరాదని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని బర్తరఫ్ చేయాల్సిందే

**ఆడబిడ్డకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ అండగా నిలిచింది :కేటీఆర్**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

**హైదరాబాద్‌లో నిర్వహించిన 'నా బూత్-నా భవిష్యత' కార్యక్రమం**

**వనస్థలిపురంం వాస్తవ తెలంగాణ:** కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని బర్తరఫ్ చేయాల్సిందేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మైనర్ బాలికకు అన్యాయం జరిగిన సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోయినా ఆ తల్లి, కూతురికి న్యాయం జరిగేలా అండగా నిలిచిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'నా బూత్-నా భవిష్యత్' కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆడబిడ్డకు అన్యాయం జరిగిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోగా, కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికిందని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండగా నిలిచి కొంత మేర న్యాయం జరిగేలా కృషి చేసిందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేసి అనంతరం విచారణను ఎదుర్కోవాలని డిమాండ్ చేశారు. పార్టీ బలోపేతంలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర






కీలకమని, ప్రతి కార్యకర్తా శిక్షణ తీసుకుని సమర్థంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేయడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. 30 నుంచి 40 ఏండ్లుగా నివసిస్తున్న ప్రజల ఇండ్లను కూల్చివేస్తున్నారని, కానీ వారికి ఇండ్లు కట్టించే బాధ్యత మాత్రం తీసుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.1200 కోట్లతో తెలంగాణలో కిమ్స్ ఆస్పత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగానే ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో మల్టీ స్పెషాలిటీ కిమ్స్ ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. పార్టీ సభ్యత్వాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాలని, ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికే కార్పొరేటర్ టికెట్లు దక్కుతాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రెండున్నర సంవత్సరాల్లో భూముల ధరలు, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్నాయని, మళ్లీ కేసీఆర్ నాయకత్వం వస్తే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్, మహమ్మద్ అలీ, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తలసాని సాయికిరణ్, కమల సుధీర్‌రెడ్డి, గజ్జల సుష్మా మధు సూదన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జట్టా రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** బెంగాల్‌లో గత టీఎంసీ సర్కార్ ఇమామ్‌లు, ముఅజ్జిన్‌లు, ఆలయ పూజారులకు నెలవారీ గౌరవ వేతనం రూ.2500 అందించిన విషయం తెలిసిందే. తాజాగా సువేందు అధికారి నేతృత్వంలోని వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సోమవారం సీఎం సువేందు అధికారి అధ్యక్షతన బెంగాల్ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను నిలిపివేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. 2026, జూన్ నుంచి ఈ పథకాలు నిలిపివేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ కార్యక్రమాలకు మతం రంగు పులమకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఘోర పరాజయం పాలైంది. దీంతో బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు సువేందు అధికారి.



## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** : హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. మెట్రో రైళ్లల్లో కొత్త కోచ్ లను తీసుకు రావాలని కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం తిరుగుతున్న మెట్రో రైళ్లల్లో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ లేదు. రద్దీ ఎక్కువున్న సమయాల్లోనే కాకుండా సాధారణ రోజుల్లో కూడా ప్రయాణికులు నిల్చునే ప్రయాణిస్తున్నారు. దీనికి ముఖ్య కారణం ట్రైన్ లోని కుడి, ఎడమ భాగాల్లో మాత్రమే సీట్లు ఉండటం. మధ్య వరుసలో భోగీలన్నీ ఖాళీగానే ఉంటాయి. దీంతో చాలా తక్కువ మంది ప్రయాణికులకు మాత్రమే సీట్లు దొరికే అవకాశం ఉంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ మరింత ఎక్కువగా ఉండటంతో కనీసం నిల్చోని ప్రయాణం చేయడానికి కూడా ఖాళీ ఉండటం లేదు. దీంతో తర్వాతి ట్రైన్ కోసం నిరీక్షించాల్సి వస్తోంది. ప్రస్తుతం సమ్మర్ కావడంతో మెట్రోలో రద్దీ విపరీతంగా పెరిగింది. జనంతో మెట్రో రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలో మెట్రో రైళ్లల్లో కొత్త కోచ్‌లు తీసుకురావాలని అధికారులు ఎప్పటినుంచో భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పుడు మరో ముందడుగు పడింది. ఇటీవల మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో కొత్త కోచ్‌ల ప్రతిపాదన మరోసారి తెరపైకి వచ్చింది. ఇందుకు వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.

## మెక్సికోలో కాల్పులు.. 10 మంది మృతి

**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** మెక్సికోలో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ప్యూబ్లా రాష్ట్రంలోని



తెహ్‌విట్జింగో ప్రాంతంలో ఓ సాయుధుడు జరిపిన కాల్పుల్లో మొత్తం 10 మంది మృతి చెందారు. మృతుల్లో ఓ చిన్నారి, ముగ్గురు మహిళలు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. అక్కటి టైం ప్రకారం ఆదివారం ఉదయం జరిగిన ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, భద్రతా సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. కాల్పులకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని స్థానిక పబ్లిక్ సెక్యూరిటీ ఏజెన్సీ వెల్లడించింది.

## ఇంజినీరింగ్ 73.36 శాతం




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలతోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2026 ఫలితాలను హైదరాబాద్ లోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు విడుదల చేశారు. ఇంజినీరింగ్ లో 73.36 శాతం మంది, అగ్రికల్చర్, ఫార్మసీలో 86.27 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఎప్ సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను వారం రోజుల్లో ప్రకటించనున్నట్టు తెలిపారు. ఎప్ సెట్ ఫలితాలను విడుదల చేశారు. (మిగతా 2లో..)

# ఇంజినీరింగ్ 73.36 శాతం

**(మొదటిపేజీ తరువాయి)**
ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి ఎం యోగిత రాణా, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్, ఎప్‌సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, ఎప్ సెట్ కో కన్వీనర్ ప్రొఫెనర్ బాలు నాయక్ పాల్గొన్నారు.ఎప్ సెట్-2026 పరీక్షల్లో భాగంగా ఈ నెల 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను, ఈ నెల 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలను నిర్వహించిన కేవలం ఐదు రోజుల్లోనే ఫలితాలను విడుదల చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో 2,10,766 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,97,242 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వారిలో 1,44,704 మంది అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 90,977 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 84,954 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అందులో 73,294 మంది అర్హత సాధించారు. అర్హత సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వారం రోజుల్లో కౌన్సెలింగ్ తేదీలను ప్రకటించనున్నట్టు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్-10 మంది ర్యాంకర్ల వివరాలను యోగితా రాణా విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్-10 ర్యాంకర్ల వివరాలను శ్రీదేవసేన విడుదల చేశారు. ఇంజనీరింగ్‌లో బాలిక ఎం రుషి 156.63 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో ఎం.అహ్మద్ 150.17 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించాడు.

**ఇంజనీరింగ్ విభాగంలో టాప్-5 ర్యాంకర్లు**
ఎం.రుషి.. 156.63 మార్కులు, (ఉప్పల్, మేడ్చల్) ఫస్ట్ ర్యాంక్,
బి.అన్షుల్ 148.70 మార్కులు (మూసాపేట్, మేడ్చల్ మల్కాజిగిరి) రెండో ర్యాంక్,
ఎం.వంశీధర్ రెడ్డి 147.05 మార్కులు (పులివెందుల,కడప) మూడో ర్యాంక్,
జొన్నలగడ్డ రోషన్ మణిదీప్‌రెడ్డి 144.44 మార్కులు (గుంటూరు) నాలుగో ర్యాంక్, ఆదుల సాయి నిఖిత్ 143.30 మార్కులు (మహబూబ్‌నగర్) ఐదో ర్యాంక్ సాధించారు.

**అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో..** ఎం.అహ్మద్ 150.17 మార్కులు (హుమాయున్ నగర్, హైదరాబాద్) మొదటి ర్యాంక్, టి.నివృత్ సాయి వెంకట్ 143.43 మార్కులు (ఎర్రమంజిల్, హైదరాబాద్) రెండో ర్యాంక్, జి.సాహితి గీతిక142.35 మార్కులు (అల్మాస్ గూడ, రంగారెడ్డి) మూడో ర్యాంక్, ఎం.జయసింహ 139.78 మార్కులు (బాగ్ అంబర్ పేట్, హైదరాబాద్) నాలుగో ర్యాంక్, ఆమేర్ అనస్ 137.40 మార్కులు (హుమాయున్ నగర్, హైదరాబాద్) ఐదో ర్యాంక్ సాధించారు.

# 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మోకిలా లో యోగా కార్యక్రమం..





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం శంకర్ పల్లి మండలం మోకిలా క్రీడా ప్రాంగణంలో యోగా/ ధ్యానం మారథాన్, ఫీట్ అండ్ ఆక్టివ్ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మోకిలా సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్, మహాలింగాపురం సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, మోకిలా పిఎసిఎస్ చైర్మన్ గోపాల్, సూపరిండెంట్ గోపాలకృష్ణ, ఏపీవో నాగభూషణం, వార్డు సభ్యులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆశీర్వాదం, రఘునందన్ రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన తలారి యాదగిరి- విజయలక్ష్మిల పెళ్లిరోజు వేడుకలు



**పుల్కల్ వాస్తవ తెలంగాణ న్యూస్** పుల్కల్ మండలంలోని తన స్వంత గ్రామమైన ఇసోజిపేటలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు తలారి యాదగిరి- జయలక్ష్మి దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహింరూ ఇట్టి పెళ్లి రోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా అంబేద్కర్ సేవా సమితి రాష్ట్రఅధ్యక్షుడు కొండపురం జగన్ ప్రధాన కార్యదర్శి దామగల మురారి. జల్లి సురేశ్ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు వీరి కుటుంబంలో సుఖశాంతులు కలిగించాలని ఎలాంటి గొడవలు లేకుండా వందేళ్లు కలిసిమెలిసి కుటుంబాన్ని పోషించే బాధ్యత మీపై ఉందని ఆయన అన్నారు. అనంతరం శాలువాతో సన్మానించి గిఫ్ట్ అందజేశారు. కుటుంబ సభ్యులు. స్నేహితులు .అభిమానుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా దంపతులు కేక్ కట్ చేసి పెళ్లిరోజుకు వచ్చిన స్నేహితులకు .బంధువులకు. ముఖ్య అతిథులకు శుభాకాంక్షలు . తెలిపారు ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు గణపతి మాజీ ఎంపీటీసీ నాయకుని రవికుమార్ ఉపసర్పంచ్ బేగరి రవికుమార్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నారాయణరెడ్డి గారు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దంపతులు ఇలాగే ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల్లో పాల్గొన్న అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా, కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. అభిమానులు పూలమాలలు వేసి దంపతులను సన్మానించారు. ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డ్ నెంబర్ బేగ రీ నరేంద్ర .నీరుడి జనార్ధన్. చాకలి శంకర్. నీరుడి కృష్ణ. నీరుడు కృష్ణవేణి .నీరుడి నాగరాణి. నీరుడు అంజయ్య బేగరీ శేఖర్ తలారి కృష్ణ. తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో యోగా కార్యక్రమం..



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యచరణలో సోమవారం శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రతినిధులు, యూత్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది కార్యాలయ ఆవరణలో యోగా కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సాతా ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, కమిషనర్ యోగేష్, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ పల్లి బీడీఎల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేస్తున్న విగ్రహాలను పరిశీలించిన..

## మున్సిపల్ చైర్మన్ సాతా ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీడీఎల్ సర్కిల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేస్తున్న విగ్రహాలను సోమవారం మున్సిపల్ చైర్మన్ సాతా ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి , కమిషనర్ యోగేష్ పరిశీలించారు. ఈ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు.

# భౌతిక శాస్త్రంలో రవి వర్మకు పీహెచ్.డీ



**వటాన్ చెరు వాన్తవ తెలంగాణ న్యూస్** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఐ.ఎస్. రవి వర్మ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'నానోకాంపోజిట్ పాలిమర్ బ్లెండ్ ఎలక్ట్రోలైట్లలో సోడియం అయాన్ ప్రసరణ యంత్రాంగం యొక్క అధ్యయనం' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రమేష్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రవి వర్మ పరిశోధన తదుపరి తరం శక్తి నిల్వ వినియోగం కోసం అధునాతన నానోకాంపోజిట్ పాలిమర్ ఎలక్ట్రోలైట్ ఫిల్మ్ ల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలియజేశారు. ఈ అధ్యయనంలో $NaPF_6$ లవణం, ఇథలీన్ కార్బోనేట్ ప్లాస్టిసైజర్, $Al_2O_3$, నానోఫిల్లర్ ను చేర్చిన పాలిమర్ బ్లెండ్ ఎలక్ట్రోలైట్ వ్యవస్థను సంశ్లేషణ చేయడం ద్వారా గది ఉష్ణోగ్రత వద్ద మెరుగైన అయానిక వాహకతను సాధించారన్నారు. ఈ పరిశోధనలో, FTIR, DSC, SEM, XRD, ఎలక్ట్రోకెమికల్ ఇంపిడెన్స్ స్పెక్ట్రోస్కోపీ వంటి అధునాతన లక్షణీకరణ పద్ధతులను ఉపయోగించి, అభివృద్ధి చేసిన ఫిల్మ్ ల యొక్క నిర్మాణాత్మక, విద్యుత్, విద్యుద్వాహక, విద్యుత్ రసాయన ధర్మాలను అన్వేషించినట్టు తెలిపారు. సురక్షితమైన, అధిక పనితీరు గల సాలిడ్-స్టేట్ సోడియం-అయాన్ బ్యాటరీలు, పునరుత్పాదక శక్తి నిల్వ వ్యవస్థలు, సూపర్ కెపాసిటర్లు, ఫ్యూయల్ సెల్స్, ఎలక్ట్రోక్రోమిక్ పరికరాలు, ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ లో ఈ పదార్థాన్ని ఉపయోగించడానికి బలమైన సామర్థ్యం ఉందని ఈ పరిశోధన ఫలితాలు నిరూపిస్తున్నాయని వివరించారు. భవిష్యత్ శక్తి సాంకేతికతల కోసం సమర్థవంతమైన, సుస్థిరమైన సాలిడ్-స్టేట్ ఎలక్ట్రోకెమికల్ పరికరాల అభివృద్ధికి ఈ అధ్యయనం గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నామన్నారు. డాక్టర్ రవి వర్మ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సెంట్రింగ్ కార్మికుల కష్టానికి తగ్గ ఫలితం దక్కాలి.. ఫీట్ ధర పెంచాలి..

**మర్కుక్ మండల కేంద్రంలో దీక్ష, వంటావార్పుకు నిర్ణయం**

**కాంట్రాక్టర్లు, ఇంటి యజమానులు సహకరించాలని యూనియన్ విజ్ఞప్తి**



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల సెంట్రింగ్ యూనియన్ సభ్యులు ఈరోజు మండల కేంద్రంలోని సెంట్రింగ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం ఐరన్ ధరలు విపరీతంగా పెరగడంతో సెంట్రింగ్ పనులు చేయడం కార్మికులకు భారంగా మారిందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సెంట్రింగ్ కార్మికుల రేట్లు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మండల కేంద్రంలో ఒకరోజు దీక్షతో పాటు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి పలు కాంట్రాక్టర్లు, ఇంటి యజమానులు,మరియు తాపీ కార్మికులు సహకరించాలని యూనియన్ నాయకులు కోరారు. ఈ సమావేశంలో బీఎన్ ఆర్ కే ఎస్ మర్కుక్ మండల అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి నరసింహులు మాట్లాడుతూ కార్మికుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని రేట్లు పెంచడం అత్యవసరమన్నారు. సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు కొంతం కిషన్, సభ్యులు డి. బాబు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నిత్యావసరాల దృష్ట్యా ఆగినా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పై దృష్టి పెట్టాలని....

**మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్ డిమాండ్..**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఐదో డివిజన్ నాగారం లో స్థానికంగా ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నాగారం శిల్పనాగర్ లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రారంభించడం జరిగినది. కానీ దురదృష్ట వశాత్తు సంవత్సరాలు గడిచినా అది అసంపూర్తిగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. కావున స్థానిక మాజీ వార్డు మరియు బిఆర్ఎస్ సీనియర్ సభ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి నాగారం ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ లో ఆర్టిఈ చట్టాన్ని అమలు చేయాలి..జనసేనా పార్టీ డిమాండ్..




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** తెలంగాణలో ఆర్‌టీఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి: జనసేన డిమాండ్ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వానికి జనసేన నాయకుల విజ్ఞప్తి జనసేన పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో "ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం--2009 (=ఙజు చాఖ్)"ను వెంటనే మరియు సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం రవి రాజ్ రాథోడ్ నాయకత్వంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాట్లాడిన రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, విద్య ప్రతి చిన్నారి యొక్క మౌలిక హక్కు అని, పేదరికం లేదా సామాజిక అసమానతల కారణంగా ఏ విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్‌టీఈ చట్టం 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను హామీ ఇస్తుందని, దాన్ని సమర్థవంతంగా అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాలు మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల రిజర్వేషన్‌ను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం, సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, డిజిటల్ తరగతి గదులు, గ్రంథాలయాలు, ఆట స్థలాలు వంటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ, గిరిజన మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన అనేక మంది పిల్లలు ఇప్పటికీ నాణ్యమైన విద్యకు దూరంగా ఉన్నారని రవి రాజ్ రాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు, సౌకర్యాల లేమి లేదా వివక్ష కారణంగా ఏ చిన్నారి కూడా చదువు మానేయకుండా ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్‌టీఈ చట్టం అమలును పర్యవేక్షించేందుకు మరియు 25 శాతం రిజర్వేషన్ కింద జరిగే ప్రవేశాల్లో పారదర్శకతను నిర్ధారించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. "విద్య అనేది కేవలం సంక్షేమ పథకం కాదు; అది సామాజిక మార్పు మరియు సమానత్వానికి శక్తివంతమైన సాధనం. ప్రతి చిన్నారికి విద్య అందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది మరియు సమాన అవకాశాలు సాధ్యమవుతాయి" అని రవి రాజ్ రాథోడ్ అన్నారు.

**అలాగే ఆయన పలు ముఖ్యమైన డిమాండ్లు మరియు సూచనలు చేశారు:**

ఆర్‌టీఈ చట్టం పిల్లల భవిష్యత్తును రక్షించే మరియు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే రాజ్యాంగబద్ధమైన హామీ.

ఈరోజు విద్య పొందిన ప్రతి చిన్నారి రేపటి బాధ్యతగల పౌరుడిగా మారుతాడు; విద్యలో పెట్టుబడి పెట్టడం అంటే దేశ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టినట్టే.

పేద కుటుంబాలు ఆర్‌టీఈ చట్టం కింద తమ హక్కులను తెలుసుకుని వినియోగించుకునేలా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

బాలికలు, గిరిజన విద్యార్థులు మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

ఆర్‌టీఈ నిబంధనలను ఉల్లంఘించే లేదా అర్హులైన విద్యార్థులకు ప్రవేశం నిరాకరించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

చివరగా, జనసేన నాయకులు తెలంగాణ ప్రభుత్వం రైట్ టు ఎడ్యుకేషన్ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు న్యాయం, సమాన అవకాశాలు మరియు నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.

# HMWSSB EDని కలిసిన పరమేశ్వర్ రెడ్డి

**ప్రజా సమస్యలపై పరమేశ్వర్ రెడ్డి పోరాటం ..**

**HMWSSB ఈ.డి పంకజ ని కలిసి వినతి..**





**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈరోజు ఎవీబొూదీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి పంకజ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.

**ప్రధానంగా లేవనెత్తిన సమస్యలు:**

1 బీరప్ప గడ్డ – వాకిటి బుచ్చి రెడ్డి గారి ఇంటి వద్ద కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం.

2 బీరప్ప గడ్డ రామాలయం గల్లీ – కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు.

3 చిలకనగర్ కుమారి కుంట – గత రెండు వారాలుగా నీటి సరఫరా లేదు, వెంటనే పునరుద్ధరించాలి.

4 బీరప్ప గడ్డ డివిజన్ శ్రీనగర్ – వాటర్ పొల్యూషన్ సమస్య, కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు.

5 ఉప్పల్ డివిజన్ – ఓల్డ్ విలేజ్, కురుమ నగర్, ఉప్పల్ హిల్స్,

విజయపురి కాలనీలో గత రెండు వారాలుగా మంచినీటి సరఫరాలో ప్రెషర్ లేదు.

6 వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్ – వాటర్ పొల్యూషన్, వెంటనే కొత్త పైప్ లైన్లు ఏర్పాటు.

7 రామంతాపూర్ బాగాయత్ – కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలి.

**పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ:** "ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ప్రజలు నీళు లేక, కలుషిత నీళ్ల తాగి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి. టెండర్ పూర్తయిన చోట పనులు వేగవంతం చేయాలి" అని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ కర్తవ్యం ఈ కార్యక్రమం అకిటి ఆగం రెడ్డి, రాజేష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,అరుణ్ పటేల్, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి ,మహేందర్ ముదిరాజ్, జగదీష్, అశోక్, బాలచందర్, అనూవ్, మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

## క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలైన విషాద ఘటన దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలోని ఇటుక బట్టీల్లో చోటు చేసుకుంది



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** దుండిగల్ డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైంది. బాధితులు దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన వాగ్మారి గుణజీ (51) కుటుంబ సభ్యులతో కలిసి బహదూర్ పల్లి లోని నివాసం ఉంటూ దుండిగల్ తాండ 2 కు చెందిన కుర్ర నాగేష్ ఇటుక బట్టీలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. అతనికి ముగ్గురు కుమార్తెలు నలుగురు కుమారులు ఉన్నారు. రోజువారి పనిని ముగించుకొని గుణాజీ ఇటుక బట్టీల మధ్యలోనే నిద్రపోయాడు సోమవారం ఉదయం సుమారు 7 గంటల మధ్య సమయంలో క్రేన్ సహాయంతో ఇటుకలను తరలిస్తున్న డ్రైవర్, అక్కడ నిద్రిస్తున్న గుణాజీ ని చూసుకోకుండా క్రేన్ ను అతని పైకి ఎక్కించాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

**స్థానికులు తెలిపిన కానీ కొన్ని అనుమానాలు**

గుణాజీ అక్కడే నిద్రిస్తూ ఉంటాడని ఈ విషయం డ్రైవర్ కి తెలిసిన అజాగ్రత్తగా వ్యవహరించాడని అంతేకాకుండా డ్రైవర్ అక్కడ నుంచి పారిపోయాడని అక్కడ ఉన్న స్థానికులు తెలిపారు. మహారాష్ట్ర నుంచి వచ్చి కష్టపడి కుటుంబాన్ని పోషిస్తూ ఇంటి పెద్ద మృతి చెందడంతో భార్యతో పాటు ఏడుగురు పిల్లలు అనాధల మిగిలిపోయారని, మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన యజమాని కుర్ర నాగేష్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని స్థానికులు, బాధ్యత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.గుణాజీ 20 సంవత్సరాల నుండి ఎంతో నమ్మకస్తుడిగా పనిచేస్తున్నప్పటికీ యజమాని స్పందించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఆందోళనకు చెయ్యగా వారిని పోలీసులు సముదాయించి పరిస్థితిని చక్కదిద్దారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు అనంతరం కేసు నమోదు చేసుకుని అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తామని సిఐ సతీష్ తెలిపారు.

# ఒక రోజు నీళ్లు రాకపోతే నెల బిల్లులో ఒక రోజు బిల్ కట్ చేసి ఇస్తారా


## అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్



**నిజాంపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప పోచమ్మ దేవాలయం వద్ద అధికారులు, కాంట్రాక్ట్ నిర్లక్ష్యం వల్ల ప్రజలు తాగే మంచి నీళ్ల పైపుకు రంధ్రం పడడం వల్ల మున్సిపల్, వాటర్ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయం లోపం వల్ల నీటి సరఫరా ఆగిపోయింది. ఈ సమాన్వయం లోపని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, వాటర్ డిపార్ట్మెంట్ వల్ల సమన్వయ లోపం వల్ల సామాన్య ప్రజలకు నీళ్లు రావడం లేదు అని అన్నారు. ప్రజలకు నీళ్లు అధించవలసిన వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు, రోడ్డులు ఇతర సౌకర్యాలు సమాకూర్చే మున్సిపల్ అధికారుల సమన్వయ లోపం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బదులకు గురి అవుతున్నారు అని గుర్తు చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక రోజు నీళ్లు రాకపోతే నెల బిల్లులో ఒక రోజు బిల్ కట్ చేసి ఇస్తారా అని ప్రశ్నించారు. కనుక నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్ట్ లైసెన్సు వెంటనే రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డిసి అద్వర్యం లో విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, సూచీ శుభ్రత అవగాహన కార్యక్రమం లో ప్లే గ్రౌండ్ లో పరిశుభ్రత కార్యక్రమం..





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండల మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాలమేరకు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శ్రీహరి మరియు నాచారం సర్కిల్ డిప్యూటీ కమీషనర్ నిత్యానంద్ ఆధ్వర్యంలో, ఇంచార్జి గేమ్స్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ జోన్ దీ.వి. విగ్నేష్ యాదవ్ మరియు ఇంచార్జ్ గేమ్స్ ఇన్స్పెక్టర్ కాప్రాడ నాచారం జు. యోగీత ఆధ్వర్యం వివిధ రకాల విభాగాలలో సర్కిల్ లోని కాప్రా ప్లే గ్రౌండ్స్ లో ఫుట్బాల్, స్కేటింగ్, కరాటే, వాలీబాల్, సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది . ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వల్ల్వ నగర్ ప్లే గ్రౌండ్, కందిగూడా ఫుట్బాల్ గ్రౌండ్, కుషాయిగూడ పద్మావతి ప్లేగ్రౌండ్, ఏఎస్ రావు నగర్ హుడా పార్క్ ప్లేగ్రౌండ్స్,లో మరియు సి డి ఎస్ బిల్డింగ్ నాచారం ప్లేగ్రౌండ్, మల్లాపూర్ ప్లేగ్రౌండ్ యందు చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మరియు కాప్రా సర్కిల్ లో మే 19, 20 తేదీలలో రెండు రోజులు అనగా మంగళవారం బుధవారం సాయంత్రం ,కోచ్ గోపాల్ ఆధ్వర్యంలో జే.జే నగర్ ఫుట్బాల్ గ్రౌండ్, కందిగూడ యందు ఫుట్బాల్ టోర్నమెంట్,మరియు కోచ్ కర్ణన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏ. స్. రావు నగర్ హుడాపార్క్ లో,ఉదయం. స్కెటింగ్ మరియు కరాటే టోర్నమెంట్,మరియు కోచ్ నాగరాజు ఆధ్వర్యంలో ఉదయం,కుషాయిగూడ పద్మావతి ప్లే గ్రౌండ్ లోవాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం. మరియు నాచారం సర్కిల్ ప్రాంతం లోని బండబావి మల్లాపూర్ ప్లేగ్రౌండ్ లోకోచ్ మధుసూదన్ ఆధ్వర్యంలో ఉదయం క్రికెట్ టోర్నమెంట్, సి డి ఎస్ బిల్డింగ్ ప్లే గ్రౌండ్ నాచారం యందుకోచ్ రాజశేఖర్ రెడ్డి మరియు పృథ్వీ ఆధ్వర్యంలో కరాటే టోర్నమెంట్ జరుగుతుందని తెలియ తెలిపారు.


# మల్లాపూర్ ప్రజా సమస్యల పై నాచారం డిసి తో కప్పెరా సాయి కిరణ్ గౌడ్..





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఉమ్మడి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సమస్య లను నాచారం సర్కిల్ డిప్యూటి కమిషనర్ నిత్యానంద్ కి మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి గౌడ్ సమస్య లను వివరించి, వాటిని పరిష్కరిచాలని కోరారు.ఈ కార్యక్రమం డివిజన్ వైస్ ప్రెసిడెంట్ జానీ భాయ్ సినియర్ నాయకులు టిల్లు ముదిరాజ్ నవీన్ అన్వర్ విజయ్ రెడ్డి వినీత్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..: బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ...







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** సోమవారం127--రంగారెడ్డి నగర్ డివిజన్, ఆదర్శ్ నగర్‌లోని జలమండలి కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వివిధ కాలనీల వాసులు, బస్తీ వాసులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వాసులు,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు,బిఆర్ఎస్ శ్రేణులు, భారీగా పాల్గొనగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ త్రాగునీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, పాలకుల అనుభవ రాహిత్యం మరియు అవగాహన లోపం కారణంగా హైదరాబాద్ నగర ప్రజలు తీవ్ర త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ ప్రజలకు 24 గంటల త్రాగునీటి సరఫరా అందిస్తామని హామీ ఇచ్చి, ఆ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో దాదాపు 2000 కోట్ల రూపాయల నిధులతో కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిధులతో హైదరాబాద్ నగరానికి నాడు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్రాగునీటిని అందజేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమ అనాలోచిత నిర్ణయాలు, పరిపాలనా వైఫల్యాలతో రాష్ట్రాన్ని మళ్లీ కరువు పరిస్థితుల వైపు నెడుతోందని విమర్శించారు. హైదరాబాద్ నగర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల ద్వారా సమృద్ధిగా త్రాగునీటి సరఫరా అందించి ప్రజల దాహార్తిని తీర్చిందన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాలకు అనుగుణంగా నీటిని అందించడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కాలనీలు, బస్తీలలో పాత మురుగునీరు వ్యవస్థ ఉండడంవల్ల సామర్థ్యానికి మించి మురుగు ప్రవహిస్తుండడంతో డ్రైనేజీ లీకై రోడ్లమీద పారుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మురుగునీటి సామర్థ్య పైప్ లైన్ లను నిర్మించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. జిహెచ్ఎంసి పరిధిని పెంచుతూ ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల ఉన్న గ్రామాలను కూడా జిహెచ్ఎంసిలో కలిపిన ప్రభుత్వం సరైన నిధులు ఇవ్వక పోవడం, గతంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ నిర్వహణలో ఉన్న త్రాగునీటి సరఫరా నేడు హెచ్ఎండబ్ల్యూఎస్‌కు మారిన ఆర్డబ్ల్యూఎస్, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల సమన్వయ లోపంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని, హైదరాబాద్ నగర ప్రజల త్రాగునీటి కష్టాలను వెంటనే పరిష్కరించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 24 గంటల త్రాగునీటి సరఫరాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ప్రజల త్రాగునీటి సమస్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే, ప్రజల పక్షాన పోరాడి వారి హక్కులను సాధించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. జిహెచ్ఎంసి పరిధిని విస్తరిస్తూ ఔటర్ రింగ్



రోడ్ వెలుపల ఉన్న గ్రామాలను కూడా కలిపిన ఈ ముఖ్యమంత్రి, ఆయా గ్రామాలకు నీటిని సరఫరా చేసే వాటర్ వర్క్స్ బోర్డు కు మాత్రం సరిపడ నిధులు ఇవ్వలేదు. బిఆర్ఎస్ ఆద్వర్యంలో ప్రతిఆడబిడ్డ కష్టం తీర్చిన మహా నాయకులు మన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్..గడిచిన 3 ఏళ్లల్లోనే రేవంత్ సర్కార్ ఆద్వర్యంలో నీటి సరఫరా బంద్ చేసి మునపటి బిందెలతో రోడ్లపైకి వచ్చేలా చేసిన ఘనత రేవంత్ రెడ్డిదే..ఇళ్లలోని వాటర్ పైప్ లలో వాటర్ ప్రెజర్ లేదు. రేవంత్ రెడ్డి గాలీ మోటర్ లో తిరిగి గాలి మాటలు మాట్లాడంలో మాత్రం ప్రెజర్ ఉంది. ఫ్యూచర్ లేని సిటీకి ఫ్యూచర్ గురించి మాట్లాడడంపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలకు మంచి చేయడంలో లేదు. గాలిమోటర్ లో మూటలతో డిల్లికి పోవుడు కాదు.. రిజర్వాయర్ ల చుట్టూ తిరిగి ప్రజల నీటి దప్పిక తీర్చు. కేసీఆర్ హయాంలో ఇంటింటికి త్రాగునీటిని అందించి ట్యాంకర్లను బంద్ చేయగా, నేడు రేవంత్ హయంలో నీటి ట్యాంకర్ల రోడ్డులపైకి తెచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజలను గోస పెడ్తూ..రాష్ట్రంలో కాసుల వేట,డబ్బుల మూటలను డిల్లికి చేర్చడమే రేవంత్ ధ్యేయం.. తన ఊహల నగరమైన ఫోర్త్ సిటీని చూపిస్తూ ఉన్న హైదరాబాద్ సిటీని విస్మరిస్తూ హైదరాబాద్ ప్రజలకు మౌలిక వసతులు కల్పించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది ప్రభుత్వం. ప్రిన్సిపాల్ సెక్రటరీ,బోర్డ్ ఎండి తో మాట్లాడిన వాటర్ సప్లై పై చర్యలు శూన్యంగా ఉన్నది. హైదరాబాద్ ప్రజలతో పాటు కుత్బుల్లాపూర్ ప్రజలనీటి కష్టాన్ని తీర్చకపోతే జూబ్లీహిల్స్ లోని రేవంత్ రెడ్డి ఇళ్లను ముట్టడించడం ఖాయం.

## కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ భూముల కబ్జాలు -- అధికారుల సహకారంతో అక్రమ నిర్మాణాలు -- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు





To
The District Collector
Medchal-Malkajgiri District
Telangana State.

Subject: Complaint Regarding Illegal Encroachment of Government Lands in Survey Nos. 181, 348, 329/1, 307 & 342 – Quthbullapur Mandal – Request for Action Against Encroachers and Deputy Tahsildar Sri Sudhakar

Respected Sir,

I wish to bring to your kind notice that large-scale illegal encroachment of Government lands is taking place in Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, in Survey Nos. 181 (Suraram), 348(jagathgirigutta), 329/1, 307 and 342 (Gajularamaram).

It is alleged that during the recent field-level administrative control period, Deputy Tahsildar Sri Sudhakar has failed to take action and is suspected of extending indirect support or negligence in preventing illegal occupation of Government lands. Due to this, several individuals have encroached Government lands and undertaken unauthorized house constructions.

Survey number wise encroachment details:

* Survey No.181 (Suraram) – Babugoud and associates
* Survey No.348/1 (Jagathgirigutta) – Ibrahim and Mazhar
* Survey No.329/1 (Gajularamaram) – Ibrahim and associates
* Survey No.307 (Gajularamaram) – Raju, Rajender, Narasimha and associates
* Survey No.342 (Gajularamaram) – Buruguraju

It is further alleged that these encroachments have been continuing due to lack of proper field enforcement and failure of responsible officials to prevent illegal occupation of Government land.

Requested Action:

- Conduct immediate joint survey in Survey Nos. 181, 348, 329/1, 307 and 342 to identify Government lands and encroachments.
- Stop all illegal construction activities immediately.
- Remove all encroachments and restore Government land to its original status.
- Register criminal cases against all identified encroachers mentioned above.
- Initiate departmental inquiry against Deputy Tahsildar Sri Sudhakar for alleged negligence in duty.
- Ensure fencing, boundary marking, and permanent protection of Government lands.
- Immediate intervention is required to protect valuable Government land and prevent further illegal occupation.

Kindly treat this matter as urgent and take necessary action as per law.

Yours faithfully,

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములపై మళ్లీ భారీ స్థాయిలో కబ్జాలు జరుగుతున్నాయని బీజేపీ నాయకుడు నల్ల జై శంకర్ గౌడ్ ఆరోపించారు. సురారం, జగద్గిరిగుట్ట, గాజులరామారం ప్రాంతాల్లోని సర్వే నంబర్లు 181, 348, 329/1, 307, 342లలో ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. కొత్త, పాత అధికారులు కొందరు కబ్జాదారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా ఫీల్డ్ స్థాయిలో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లే కబ్జాలు మరింత పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, బీ ఆర్ఎస్ నాయకుల ములాఖాత్‌లతో కలిసి ప్రభుత్వ భూముల కబ్జాలు మరియు అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులే కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి కబ్జాలకు సహకరిస్తున్నారని, ప్రజల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. “ఇప్పుడు అధికారుల సహకారంతో కబ్జాలు జరగనిచ్చి, రేపు హైడ్రా వచ్చి కూల్చివేస్తే ఆ పేద ప్రజలకు న్యాయం ఎవరు చేస్తారు?” అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే దే పైచేయిగా మారిందని, కాంగ్రెస్ నాయకులు మళ్లీ గెలిచే అవకాశాలు లేవనే భావనతో ఎమ్మెల్యేకు సహకరిస్తున్నారా అనే చర్చ ప్రజల్లో జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ భూములపై వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి అసలు భూములను గుర్తించాలని, అక్రమ నిర్మాణాలను నిలిపివేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలాగే వారికి సహకరిస్తున్న అధికారులపై శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్‌తో పాటు పులి బలరాం, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ ఎక్కడ..



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** గాజులరామారం సర్వే నెంబర్ 329/1 లోని ఇబ్రహీం బస్తీ ప్రాంతంలో ప్రభుత్వ భూములపై యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నది ఒక్కటే --- ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారుల పర్యవేక్షణ ఇదేనా డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ నిర్మాణాలపై సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు గతంలో ఇదే ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న అధికారులు ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు ప్రభుత్వ భూ ములు ప్రజల ఆస్తి. వాటిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే. కానీ





కళ్లముందే ఆక్రమణలు, నిర్మాణాలు జరుగుతుంటే సాధారణ ప్రజలు ఎవరిని నమ్మాలి అక్రమ నిర్మాణాలపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూములను రక్షించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

# జహీరాబాద్‌లో ఘనంగా పర్యాటక వారోత్సవాలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ జహీరాబాద్‌లోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ.5 కోట్లు మంజూరు చేయనున్నట్లు పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా నిర్వహించిన పర్యాటక వారోత్సవాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి ప్రారంభించారు. వీటితో పాటు నిథమ్ (టీజీఎంవీ) విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ, ఎంబీఏ కోర్సుల అడ్మిషన్లను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు, పర్యాటక శాఖ రూపొందించిన 'టూరిస్ట్ గైడ్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎంను పునః ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఎస్ఐహెచ్ఎంలో చేరిన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో, ప్రైవేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. యువత ఈ అవకాశాలను అందుకోవడానికి పర్యాటక, ఆతిథ్య (హాస్పిటాలిటీ) రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు కేవలం కోర్సులకే పరిమితం కాకుండా భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విదేశీ భాషలను కూడా నేర్చుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మార్కెట్‌లో ప్రస్తుతం డిమాండ్ ఉన్న ఆధునిక కోర్సులను కరిక్యులమ్‌లో చేర్చాలని నిథమ్ డైరెక్టర్ వెంకటరమణను మంత్రి ఆదేశించారు. పిల్లల ఉపాధి కోర్సుల విషయంలో తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, మాజీమంత్రి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ లు,తదితర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# పర్యాటక కేంద్రంగా ముత్తంగి ఎంక చెరువు





పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్ ముత్తంగి డివిజన్ పరిధిలోని ఎంక చెరువును 7 కోట్ల 60 లక్షల రూపాయలతో సుందరీకరణ చేస్తున్నామని.. అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం హెచ్ఎండిఏ అధికారులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. స్వయంగా చెరువు కట్టపై ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో గల ఎంక చెరువును పర్యటకంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంతో హెచ్ఎండిఏ ద్వారా 7 కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా కట్ట అభివృద్ధితోపాటు బతుకమ్మ ఘాట్, లైటింగ్, వాకింగ్ ట్రాక్, హైమాస్ట్ లైటింగ్, గార్డెనింగ్, తదితర పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మరో రెండు నెలల్ల పనులు పూర్తిచేసి.. ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని హామీ ఇచ్చారు. ఇస్నాపూర్ ప్రజలు సైతం చెరువు కట్ట పైకి సులభంగా చేరుకునేందుకు కనెక్టింగ్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు తెలిపారు. ముత్తంగితోపాటు ఇస్నాపూర్, పాశమైలారం, చిట్కుల్, లకడారం గ్రామాల ప్రజలకు ఆహ్లాదకరమైన చెరువు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పటాన్ చెరు లోని సాకి చెరువు, తిమ్మక్క చెరువు, దోషం చెరువులను సైతం పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిఈ రామారావు, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, కుమార్ గౌడ్, ప్రభాకర్, కిట్టు, శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, అబేద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళల ఆరోగ్య రక్షణ కోసమే

## "హెల్త్ మిషన్-100-టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ తెలంగాణలోని డ్వాక్రా (స్వయం సహాయక సంఘాల) మహిళల సంపూర్ణ ఆరోగ్య రక్షణ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం "హెల్త్ మిషన్-100" (100 రోజుల ఆరోగ్య మిషన్) అనే బృహత్తర కార్యక్రమం ద్వారా ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తుందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా గ్రామణాభివృద్ధి శాఖ, కంది మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లో కంది గ్రామ పిహెచ్సి లో ఏర్పాటు చేసిన వైద్య పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో సాధారణంగా వచ్చే బిపి, సుగర్, థైరాయిడ్, రక్త హీనత వంటి 30 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతీ మహిళ కు క్యుఆర్ కోడ్ తో కూడిన "డిజిటల్ హెల్త్ కార్డ్" రూపొందించి ప్రభుత్వ పోర్టల్ లో భద్రపరుస్తారని వివరించారు. దీనివల్ల భవిష్యత్తు లో ఏ ఆసుపత్రికి వెళ్ళిన వారి పూర్తి ఆరోగ్య చరిత్ర అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డ్వాక్రా మహిళలకు సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. ఈ కార్యక్రమం లో కంది గ్రామ సర్పంచ్ శ్రీరామ్, ఉప సర్పంచ్ ఖాన్, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయం – మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ సంస్థ ఆర్థిక సహకారంతో సుమారు కోటి రూపాయల భారీ అంచనా వ్యయంతో నిర్మించనున్న అదనపు అంతస్తు గదుల నిర్మాణ పనులను సోమవారం ఆయన వార్డు కౌన్సిలర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించేందుకు మున్సిపాలిటీ తరపున ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలలో నానాటికీ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కోటి రూపాయల వ్యయంతో అదనపు గదుల నిర్మాణానికి ఎన్‌సీసీ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపాలు లేకుండా, నిర్దేశిత గడువులోనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ?ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి , వార్డు కౌన్సిలర్లు రమేష్ , కుమార్ గౌడ్ , చక్రపాణి , సంజీవరెడ్డి , కిషన్ , కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్ , నాయకులు శ్రీనివాస్ రెడ్డి , శేఖర్ రెడ్డి , మహేష్ , ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వసతులతో రూపుదిద్దుకుంటున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

**– పాఠశాల పనులు పరిశీలించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కుమార్ గౌడ్**



గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్ గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న అభివృద్ధి పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎన్‌సీసీ గ్రూప్ ఆధ్వర్యంలో చేపడుతున్న తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఆధునిక వసతులతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్‌సీసీ గ్రూప్ చైర్మన్ నారాయణ రాజు విద్యార్థులు ఉన్నతమైన చదువులు అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలనే ఆకాంక్షతో పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం అభినందనీయమని అన్నారు. విద్యాభివృద్ధికి సహకరిస్తున్న దాతలు, సంస్థలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురభికుమార్ గౌడ్, చక్రపాణి, సంజీవరెడ్డి, కిషన్, రమేష్, నాయకులు ఫయాజ్, శ్రీనివాస్ రెడ్డి , మహేష్, శేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

# క్యాసారం బీరప్పల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు వాస్తవ తెలంగాణన్యూస్ గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండల పరిధిలోని క్యాసారం గ్రామంలో సోమవారం నిర్వహించిన బీరప్పల జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, ప్రభాకర్, ఈశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రమాధాలపై విజయవంతంగా ముగిసిన మాక్ ఎక్సర్ సైజ్

## పాశమైలారం లోని బయోకాన్ లిమిటెడ్ లో కొనసాగిన మాక్ డ్రిల్







**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించిన రెస్క్యూ బృందాలు.అత్యవసర సమయాల్లో అప్రమత్తత ద్వారా నష్టాన్ని నివారించవచ్చు –అదనపు కలెక్టర్ పాండు, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి. పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసుకునేందుకు వీలుగా సోమవారం సంగారెడ్డి జిల్లాలోని బయోకాన్ లిమిటెడ్ పాశమైలారంలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా పూర్తయింది. అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్ జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా తెలిసింది. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను తలపించేలా ఉన్నాయి. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, పారిశ్రామిక ప్రమాదాల సమయాలలో ఏవిధంగా వ్యవహరించాలన్నది ఆచరణాత్మక రూపంలో చేసి చూపించారు. అంబులెన్స్ లు,అగ్నిమాపక శకటాలు, వైద్య బృందాలు, పోలీస్, రెవిన్యూ, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటి చెబుతూ ప్రజల్లో, పరిశ్రమ కార్మికుల్లో నమ్మకాన్ని పెంపొందింపజేశాయి. ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ ఆర్ ఎఫ్ బృందం మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు. పోలీస్, ఫైర్, రెవెన్యూ, , హెల్త్, విద్యుత్, పరిశ్రమలు తదితర అన్ని శాఖలు సమన్వయంతో ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తూ మాక్ ఎక్సర్ సైజ్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అప్రమత్తతతో నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. అన్ని శాఖల అధికారులు, కంపెనీ యాజమాన్యం, ఎన్ డీ ఆర్ ఎఫ్, ఉద్యోగుల సమన్వ యంతో మాక్ డ్రిల్ విజయవంతమైందన్నారు.అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కంపెనీలో ఏర్పాటు చేసిన ఫైర్ ప్రొటెక్షన్ సిస్టమ్ సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. ఏ కంపెనీలోనైనా ప్రమాదం సంభవించిన వెంటనే సంబంధిత అధికారులు పోలీసు శాఖకు సమాచారం అందజేయాలని సూచించారు.

అలాగే, కంపెనీ యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టడంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖలకు వెంటనే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.ప్రమాదం జరిగిన తొలి దశలో వేగంగా స్పందించడం వల్ల ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది , ఆయా బృందాలు సమన్వయంతో పనిచేయడం వల్ల మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించగలిగామని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు, పోలీస్ వైద్య ఆరోగ్య, పరిశ్రమలు రెవిన్యూ , విద్యుత్ శాఖ ల అధికారులు, బయోకాన్ కంపెనీప్రతినిధులు,కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మాన్ నగర్ బీఈమ్యాక్ సొసైటీ ప్రజలకు ఇంప్రూవ్మెంట్ చార్జీలు తగ్గించండి

## జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



**రామచంద్రాపురం వాస్తవ తెలంగాణ న్యూస్** తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో గల బిహెచ్ఇఎల్ బీఈమ్యాక్ సొసైటీ కాలనీవాసులకు మంచినీటి కనెక్షన్ల కోసం వసూలు చేస్తున్న ఇంప్రూవ్మెంట్ చార్జీలను తగ్గించాలని కోరుతూ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.సోమవారం హైదరాబాద్లోని జలమండలి కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డితో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో జలమండలి ద్వారా చేపడుతున్న మంచినీటి సరఫరా, రిజర్వాయర్లు, నూతన కనెక్షన్లపై చర్చించారు. ప్రధానంగా తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో బిహెచ్ఎల్ పరిశ్రమలో విధులు నిర్వర్తించి.. రిటైర్మెంట్ అయిన అనంతరం బిఈమెక్ సొసైటీ పేరుతో గృహాలను నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇటీవల మంచినీటి కనెక్షన్ల కోసం జలమండలికి దరఖాస్తు చేసుకోగా.. మూడు కోట్ల రూపాయలు చెల్లించాలని ఇందులో 64 లక్షల రూపాయలు ఇంప్రూవ్మెంట్ చార్జీలు కట్టాలని నోటీసులు అందజేశారని తెలిపారు. ఇప్పటికే మూడు కోట్ల రూపాయలను డిడి రూపంలో జలమండలికి చెల్లించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కాలనీలో అత్యధిక శాతం ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్నారని.. ఇంప్రూవ్మెంట్ చార్జీలు చెల్లించే ఆర్థిక పరిస్థితులు వారికి లేవని ఆయన తెలిపారు. మానవత దృక్పథంతో ఇంప్రూవ్మెంట్ చార్జీలను రద్దుచేసి నల్ల కనెక్షన్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి అతి త్వరలో వీటికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఉమేష్, బీఈమ్యాక్ అధ్యక్షులు సంజీవ్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మాధవరావు, సంయుక్త కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ప్రతినిధులు వాసుదేవరావు, సందీప్ రెడ్డి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలను తీర్చడమే ప్రధాన లక్ష్యం - మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

## వార్డు కౌన్సిలర్ సారెడ్డిగారి పద్మ ఆధ్వర్యంలో నూతన బోరుబావి ఏర్పాటు




**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రజల తాగునీటి సమస్యలను శాశ్వతంగా తీర్చడమే తమ ప్రధాన లక్ష్యమని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు ప్రజల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వార్డు కౌన్సిలర్ సారెడ్డిగారి పద్మ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న నూతన బోరుబావి పనులను ఆయన ప్రారంభించారు. ?ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా నూతన బోరుబావులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం శ్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు.?మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామ తాగునీటి సమస్యలను తీర్చడానికి స్థానిక వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో నూతన బోరుబావి తవ్వకం పనులను మొదలుపెట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి , నాయకులు గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు విజయలక్ష్మి , రాజశేఖర్, రమేష్ , కిషన్ , చక్రపాణి, కుమార్ గౌడ్ , జైపాల్ రెడ్డి , కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్, నాయకులు వెంకట్రాంరెడ్డి , సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి , శేఖర్ రెడ్డి , మహేష్ , వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానకి ప్రజావాణి కార్యక్రమం

## ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు సూచనలు.. : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్.సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా, తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**కొండాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** అలియాబాద్, కంది గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్., ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్.ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు.సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: కొండాపూర్ మండలం అలియాబాద్, కంది గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్., మరియు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్., సందర్శించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అండగా నిలుస్తూ అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖ తరపున అన్ని రకాల భద్రతా పరమైన ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. అవసరాన్ని బట్టి రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఇతర రాష్ట్రాలకు చెందిన ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలో విక్రయించకుండా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.

